ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.08.2024 సమయం :18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన మొత్తం 135 మంది అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అందించారు.
2. హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.
3. ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని ఉచితంగా అమలు చేస్తామన్న ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యేల హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేసారు.
4. ఐఐటిలు పరిశోధన, నూతన ఆవిష్కరణల ద్వారా దేశ ప్రగతికి దోహదపడాలని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

ఆర్ జి సి ఎ హెచ్

సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన మొత్తం 135 మంది అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమం కింద లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని సింగరేణి కాలరీస్ అందించింది. కార్పోరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద సింగరేణి చేపట్టిన ఈ చర్య వల్ల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సివిల్స్ సర్వీసుల్లో యువత రాణించడానికి ప్రభుత్వం ఎప్పుడూ మద్ధతునిస్తుందని ఈ రోజు ఒక కార్యక్రమంలో చెప్పారు. అన్ని విశ్వవిద్యాలయాల ఉప కులపతులు, ప్రొఫెసర్ల పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విశ్వ విద్యాలయంలో ప్రభుత్వం 20 వేల మంది యువతకు శిక్షణ ఇప్పిస్తుందన్నారు. యువ భారత క్రీడల విశ్వవిద్యాలయం వచ్చే విద్యా సంవత్సరం నుంచి శిక్షణ ప్రారంభిస్తుందని ముఖ్యమంత్రి తెలుపుతూ... రాష్ట్రానికి చెందిన యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో విద్యార్థుల కోసం సమీకృత గురుకులు పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు కూడా ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

ఎంఎస్ ఎల్

పొన్నం

హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చెరువుల పూర్తి స్థాయి నీటి మట్టం ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లు లెక్క చేయకుండా నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేత పేరుతో ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడడం లేదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజలపై ఉందని, అక్రమ కట్టడాలను నిర్మూలించి జల వనరులను కాపాడుతున్నందుకు ప్రజలు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని చెప్పారు. తమకు అన్యాయం జరిగిందని ఎవరైనా భావిస్తే కోర్టుకు వెళ్లవచ్చని మంత్రి సూచించారు. చెరువుల ఆక్రమణను తొలంగించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యకు ప్రజలు స్వచ్ఛంధంగా సహాయం అందించాలని ప్రభాకర్ కోరారు.

డెస్క్

లెటర్

హైదరాబాద్ లోని హుసేన్ సాగర్ బఫర్ జోన్ లో భవన నిర్మాణాలకు గతంలో ప్రభుత్వం అనుమతిచ్చిన వాణిజ్య సంస్థల భవనాలను కూల్చివేయమని హైడ్రాను ఆదేశించవలసిందిగా  కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి కి లేఖ రాశారు. ఈ నిర్మాణాలకు వ్యతిరేకంగా  గతంలో దివంగత ఖైరతాబాద్ ఎమ్మెల్యే   పి జనార్ధన్ రెడ్డి  పోరాడారని, కనుక తక్షణమే ఆ భవనాలను కూల్చివేయాలని వారు విజ్ఞప్తి చేసారు. జలాశయాలపై ఆధారపడి

బతికే రైతులు, మత్స్య కారుల దుస్థితికి ఈ అక్రమ నిర్మాణాలే కారణమని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

పిఎన్

హరీష్ రావు

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఉచితంగా ఎల్ ఆర్ఎస్ అమలు చేయాలని సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట రుణ మాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు జాప్యం , విస్తృతంగా జ్వరాలు తదితర ఆరోగ్య సమస్యలు పెరగడం వల్ల ఆరోగ్య రక్షణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎల్ ఆర్ ఎస్ పథకం ద్వారా అన్యాయంగా ప్రజల నుంచి 15 వేల కోట్ల రూపాయలు వసూలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందోని ముఖ్యమంత్రి కి రాసిన ఒక బహిరంగ లేఖలో హరీష్ రావు పేర్కొన్నారు. శంకర్

సంపూర్ణత అభియాన్ షెడ్యూల్డ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆకాంక్షిత మండలం గుండాలలో ప్రతి గురువారం గర్భిణీ స్త్రీల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల సహాయంతో ఇప్పటివరకు సుమారు రెండు వందల మంది గర్భిణీలను గుర్తించి వారికి

అవసరమైన స్కానింగ్ లు చేయడంతో పాటు న్యూట్రిషన్ కిట్లు కూడా అందచేస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలను గుండాల మండలం వైద్యాధికారి డాక్టర్ మనీష్ రెడ్డి.. మా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధికి తెలియజేస్తూ.. ( బైట్ )

పిటిసి

బయోటెక్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరించిన నూతన బయో ఈ- త్రి విధానం ద్వారా రానున్న కాలంలో మనదేశం ప్రపంచ నేతగా ఆవిర్భవిస్తుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు నూతన బయో ఆర్థిక విధానం పై జరిగిన సదస్సులో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... మన దేశపు జీవ ఆర్థిక వ్యవస్థ 2014లో ఉన్న పది బిలియన్ అమెరికా డాలర్ల స్థాయి నుంచి 130 బిలియన్ అమెరికా డాలర్ల స్థాయికి పెరిగిందని, వాతావరణ మార్పు, సహజ వనరులు అంతరించిపోవడం వంటి ప్రపంచ సవాళ్ళను నూతన బయో ఈ త్రి విధానం పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు.

ఎన్ ఎస్ డి

సిఎంఆర్ఎఫ్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రైవేటు ఆసుపత్రులు కోట్లాది రూపాయలు దోచుకునేందుకు ప్రయత్నించిన కేసులో సిఐడి దర్యాప్తు ప్రారంభించింది. ప్రైవేటు వ్యక్తులు అలాగే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కుమ్మక్కై దొంగ బిల్లులు

సమర్పించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు దోచుకోవడానికి సంబంధించిన కేసును రెవెన్యూ శాఖ ఫిర్యాదు మేరకు నమోదు చేసారు. మీర్ పేట్, హస్తినాపురం, బిఎన్ రెడ్డి నగర్, రంగారెడ్డి, కొత్తపేట, బైరామల్ గూడ, ఈ ఆరు ఆసుపత్రుల్లో దొంగ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయనిధి కి సమర్పించినట్లు ఎఫ్ ఐ ఆర్ నమోదైంది. ఈ కేసులో భాగంగా సిఐడి బృందాలు కరీంనగర్, వరంగల్, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం ల తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి దర్యాప్తు చేశాయి.

డెస్క్

SANGAREDDY

ఐఐటి పరిశోధనలు ఆవిష్కరణలు దేశ ప్రగతికి దోహదపడాలని రాష్ట్ర ఐటీ, వాణిజ్య మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది లోని హైదరాబాద్ ఐఐటీలో జపాన్ కు చెందిన సుజుకి మోటర్ కార్పొరేషన్ ఆర్థిక సాయంతో ఐఐటీలో ఏర్పాటు చేసిన టిహాన్ హట్ ను మంత్రి ఈ రోజు పరిశీలించారు. ఐఐటీ విద్యార్థులు రూపొందించిన స్వయం ప్రత్తిపత్తికల్లా ఆటోమేటిక్ డ్రైవర్ రహిత కారులో మంత్రి ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐఐటీలో పరిశోధనలు ఆవిష్కరణలు దేశ ప్రగతికి, సరికొత్త సవాళ్లకు పరిష్కారాలు రూపొందించేలా కృషి చేయాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఐటి పరిశోధనలు ప్రభుత్వ రంగంలో వాడుకుంటామని చెప్పారు. హైదరాబాద్ ఐఐటి పురోగతిని ప్రశంసించారు. మంత్రి వెంట సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఉన్నారు.జపాన్ కు చెందిన సుజుకి మోటార్ కార్పొరేషన్ మేనేజర్ కురుచి నోటునారి మాట్లాడారు. ప్రాజెక్టు

పరిశోధనలు అంతర్గత సహకారం, భవిష్యత్తు అవకాశాలను వివరించారు. సుజుకి మోటార్ కార్పొరేషన్‌లోని నెక్స్ట్-జెన్ టెక్ డెవలప్‌మెంట్ డివిజన్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్ కురాచి నోబునారి ప్రాజెక్ట్‌పై పురోగతిపై హర్షం వ్యక్తం చేశారు. PTC

జన్మాష్టమి

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు జన్మాష్టమి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ల్లోని ఇస్కాన్ దేవాలయాలతో పాటు అనేక వైష్ణవాలయాలను సందర్శిస్తూ భక్తులు కృష్ణ భగవానుడి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరినీ భగవద్గీత బోధనలు ప్రభావితం చేస్తాయని ప్రతి మనిషి జీవితంలో శ్రీకృష్ణ భగవానుడు కొలువు ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర  గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ .. రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, మానవత్వం ఫరిడవిల్లాలని, ప్రజల మధ్య సమైక్యతా, సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు.

పిఎన్

ఆసిఫాబాద్ జిల్లా

కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని యాదవ సంఘాలు నిర్వహించాయి. జిల్లా కేంద్రంతో పాటు, వాంకిడి, కాగజ్ నగర్, సిర్పూర్ (టి), కౌటాలతో పాటు బెజ్జూర్ మండల కేంద్రాల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

పిటిసి

సిరిసిల్ల జిల్లా

శైవ క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసంలో ఇదే చివరి సోమవారం కావడం తో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.స్వామివారి దర్శనానికి క్యూలైన్ లో భక్తులు బారులు తీరారు.

పిటిసి

సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు వైష్ణవ ఆలయాల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి లోని మురళీ కృష్ణ ఆలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని పూజలు చేశారు . పండుగలు ప్రజల మధ్య ఐక్యత పెంచడానికి దోహద పడతాయని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ సందర్భంగా అన్నారు .

పిటిసి

రాజన్న సిరిసిల్ల

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకులు జరుపుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. జిల్లా లోని తంగళ్లపల్లి మార్కండేయ ఆలయ ఆవరణలో మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు.

పిటిసి

మెదక్ జిల్లా ..

ప్రజలు నిర్భయంగా, ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచించారు.

పిటిసి

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 26th August , 2024**
**SDP:**

**HR**



**JANMASHTAMI:** Janmashtami is being celebrated with gaiety and devotion across the State today. Devotees are visiting in huge numbers for the Darshan of Lord Krishna at many temples including ISKCON temples in Hyderabad and Secunderabad. Chief Minister and Governor have greeted people on the occasion of Sri Krishna Janmashtami. Chief Minister Revanth Reddy extended best wishes and the heartiest greetings to all. He said that the teachings of 'Gita' influence human life and Lord Krishna resides in every phase of human life. Governor Jishnu Dev Varma prayed for peace, prosperity, and harmony to flourish, strengthening the bonds of brotherhood and unity in the State. PN 9

**KTR:** BRS working president KT Rama Rao today said the State government should declare a health emergency in the State over the rising dengue cases and deaths. Rama Rao in a social media post X pointed out that while the State government has been claiming that there are no dengue deaths in the State, at least five deaths were reported on Saturday and three today. He stated that government hospitals were facing a shortage of medicines and patients are forced to share a single bed in most hospitals, due to increasing patients. X 8

**CMRF:** The Crime Investigation Department began its investigation into the Chief Minister Relief Fund (CMRF) scam wherein alleged

attempts were made to embezzle funds to the tune of crores by private hospitals.The case involves private individuals and managements of multiple private hospitals submitting fake bills and attempting to claim money under CMRF from the government. The case was registered after an official of CMRF wing of Revenue Department made a complaint. In the First Information Report, six private hospitals in Meerpet, Hasithnapuram, BN Reddy Nagar, Rangareddy, Kothapet, and Bairamalguda . allegedly created fake bills and submitted them to the CMRF funds. CID teams as part of the investigation inspected a few hospitals in the State including Karimnagar, Ranga Reddy, Warangal, and Medak. DESK 12



**LETTER:** Congress MLA Lakshman Kumar and MLC Jeevan Reddy today wrote to Chief Minister Revanth Reddy urging him to order Hyderabad Disaster Response and Assets Monitoring and Protection (HYDRA) to take down constructions by business entities that State government previously permitted within the buffer zone of Hussain Sagar lake in Hyderabad. They highlighted that late Khairatabad MLA P Janardhan Reddy had previously campaigned on this issue and stressed need for immediate action to dismantle the structures. The letter pointed

out the illegal constructions within water resource areas caused distress among farmers and fishermen who depend on these resources. PN 9

**BIOTECH**: Union Science and Technology Minister Dr. Jitendra Singh asserted that the new Bio E3 policy rolled out by Prime Minister Narendra Modi will place India as a global leader in upcoming years. Addressing the new bio-economic policy in New Delhi, Dr Singh said the country's bio-economy has experienced a remarkable growth from ten billion US dollars in 2014 to 130 billion US dollars in 2024. The Minister said that the new Bio E3 Policy is designed to address global challenges such as climate change and depleting non-renewable resources. He added that the policy is also expected to encourage the development of bio-based products and expand job creation. NSD 9

**PONNAM:** BC Welfare Minister Ponnam Prabhakar today said the State government was serious about encroachments of lakes in Hyderabad. He clarified that the State government was not resorting to any repressive measures politically in the name of demolition of illegal structures in lakes Full Tank Level (FTL) and buffer zone being carried out by the newly constituted Hydra. Speaking to media persons, the minister said it would be the responsibility of the locals to protect the lakes in the State and added that the people were appreciating the efforts of the State government to protect water bodies by clearing illegal structures. In case if any one feel injustice was done to them, he or she can approach the court concerned the minister advised. He called upon

the people to voluntarily participate in the State government's initiative to protect lakes from encroachments. DESK 11

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 26th August , 2024**
**SDP:**

**HR**



**HARISH RAO:** Former Minister and Siddipet MLA Harish Rao demanded Chief Minister Revanth Reddy to honour his election promise of implementing Land Regularisation Scheme (LRS) free of cost. He criticised State government for its failure to address critical issues like delayed crop loan waiver and Rythu Bharosa support to farmers and rising healthcare costs due to widespread fevers and other challenges. In an open letter to Chief Minister today, Harish Rao said the State government was trying to collect 15,000 crore rupees through LRS fee which is an unjust burden on the people. He reminded Chief Minister of electoral promises made by him and other Congress leaders, including Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and Ministers Uttam Kumar Reddy and D Anasuya alias Seethakka to implement the LRS without any charges. The former Minister termed it as double-standards of the Congress leadership, pointing out that Minister Komatireddy Venkat Reddy had filed a petition in Telangana High Court against LRS. He urged people to refrain from paying LRS fee to mark their protest against government's failure to deliver its promise. SHANKAR 15

**<u>RGCAH</u>**: A total 135 youngsters who passed Civils preliminary examinations, have been presented one lakh rupees assistance under Rajiv Gandhi Civils Abhaya Hastham programme. The Singareni Coal collieries has taken up the programme under the CSR programme. Chief Minister Revanth Reddy said the programme will instil confidence among the candidates. He said his government will always support youngsters to excel in the selection process of Civil Services. The Chief Minister also said the VCs and professors posts of all Universities will be filled soon. The Chief Minister said Young India Skills University is being set up, to enhance employment opportunities among youngsters. He said government will be a facilitator and 20 thousand youths will be trained in University. The Chief Minister further said the Young India Sports University will start training from the next academic year and added the youth from the State will be given special training. He further said one integrated Residential School will be set up at each Assembly Constituency to take care of all needs of students. Dy Chief Minister Mallu Bhatti Vikramarka and several ministers participated in the event.
------MSL15

**ADD CMRF:** The CID also booked cases against ten hospitals in Khammam district for allegedly attempting to siphon off funds from the Chief Minister Relief Fund (CMRF). The scam involved hospital employees and local individuals colluding with hospital administration to create fake bills for reimbursement from the CMRF.

**HEADLINES**

1. Chief Minister distributes 1 lakh rupee cheque for 135 Civils Preliminary passed candidates under Rajiv Gandhi Civils Abhaya Hastham programme.
2. BC Welfare Minister Ponnam Prabhakar says State government is serious about encroachments of lakes in Hyderabad.
3. Former Minister and Siddipet MLA Harish Rao demands Chief Minister Revanth Reddy to honour his election promise of implementing Land Regularisation Scheme (LRS) free of cost.
4. IT Minister Sridhar Babu wants research and innovation of IIT institutes to contribute for country's progress.

**ORDER**

RGCAH – PONNAM – LETTER – HARISH RAO -

**BREAK**

BIOTECH – CMRF – ADD CMRF – SANGAREDDY(TELUGU DIRECT) - JANMASTAMI – KTR – OTHER ITEMS IF ANY…